సూర్య నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 22, డిసెంబర్ 2023 పేజీలు - 8


## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ బేషరుదుగా క్షమాపణ చెప్పాల్సిందే

### మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ హెచ్చరిక



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పై చేసిన అహంకారపూరిత మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని మిగతా 2లో

# నేర సమీక్షా సమావేశం

### ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

### మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలి

### ఈ నెల 30న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

**జిల్లా యస్.పి.కె. అపూర్వరావు**






*నల్లగొండ జిల్లా బ్యూరో*

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో గురువారం నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్‌గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశ గా అన్ని స్థాయిల అధికారుల పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సవర్ధవంతమైన సేవలు అందజేస్తూ, సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన , సత్వర సేవలు అందించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు మిగతా 2లో

## కీటక జనిత వ్యాధుల పై పునఃశ్చరణ శిక్షణా తరగతులు

### – కలెక్టర్ హన్మంత్ కౌండిబా జెండాగె




యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధిఃప్రజల ఆరోగ్య సంరక్షణలో అధికారులు,సిబ్బంది కార్యోముఖులు కావాలని జిల్లా కలెక్టర్ హన్మంత్ కౌండిబా జెండాగె అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో జిల్లా సమిక1త కార్యలయంలోని మిటింగ్ హల్ నందు కీటక జనిత వ్యాధులపై పునఃశ్చరణ శిక్షణా తరగతులు ప్రాధమిక ఆరోగ్య కేంద్రముల వైధ్యాధికారులకు,ఎంఎల్‌పిఎచ్‌లకు,సూపర్‌వైజర్లకు, ఎంపిఎచ్ఎలకు నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాటలాడుతు ఈ శిక్షణా తరగతుల ద్వార నేర్చుకుని నైపుణ్యతను పెంపొందిం చుకుని, దానిని క్షేత్రస్ధాయిలో వినియోగించి ప్రజల ఆరోగ్య సంరక్షణలో కార్యోణుకులు కావాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥పరిపూర్ణచారి మాటలాడుతు కలెక్టర్ నిర్దేశించిన ఆదేశాలను పాటించి,ప్రజలకు కీటక జనిత వ్యాధుల నివారణలో అవగాహన కల్పించి వ్యాధులు రాకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి డా॥పి.వినోద్,జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా॥ల్.యశోద, వై.పాపారావు,జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా॥సుమన్ కళ్యాణ్,జిల్లా కార్యలయ మలేరియా సిబ్బంది మధన్ మోహన్ రావు,ఎఎమ్‌డి జి.మల్లికార్జున్, ప్రభాకర్, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

**యాదాద్రి ఆలయ ఈవో కార్యాలయంలో**

## వైకుంఠ ద్వార దర్శనము ఏర్పాట్ల పై మీడియా సమావేశం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రిక్షేత్రంలో ఈ నెల 23న పరమ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి వేడుక నిర్వహణకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం భక్తులకు పూర్తి ఏర్పాట్లు చేపడుతున్నట్లు గురువారం ఈవో రామకృష్ణ రావు తెలిపారు. రేపు శనివారం పంచనారసింహుల ఆలయ ఉత్తర రాజగోపురం చెంత ఉదయం 6:42 గంటలకు దైవ దర్శనం కల్పించేందుకు ఆలయ పూజారులు నిర్ణయించారు. ఆరోజు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. అదే రోజు అలంకార వేడుకలతో కూడిన అధ్యయ నోత్సవాలు మొదలై 22వ తేదీ వరకు ఆరు రోజులపాటు ఉదయం సాయంకాలం వివిధ అలంకార సేవలు వైభవంగా నిర్వహించనున్నారు. యాదాద్రి అనుబంధ పాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో యధావిధిగా ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించనున్నారు.



**యాదాద్రి ఈవో రాజీనామా**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఈవో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండోమెంట్ కమిషనర్ ఆఫీసులో రాజీనామా లేఖను అందించిన గీతారెడ్డి. యాదాద్రి ఆలయ ఈవోగా సుమారు 9 సంవత్సరాల17రోజులు కాలం బాధ్యతలు నిర్వహించారు. యాదాద్రి పునర్నిర్మాల ఆలయ అభివృద్ధి పనుల లో మాజీ సీఎం కేసీఆర్ తో పాటు ప్రధాన భూమిక పోషించారు.

## ముఖ్యమంత్రి గారు దళిత బంధు గ్రౌండింగ్ చేయుటకు ఆదేశాలు ఇవ్వండి

వివరాలు 8లో

# దళితుల భూమిని ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి

## సీపీఐ దుర్గయ్య



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని 183 సర్వే నంబర్‌లో గల దళితుల ఇండ్ల స్థలాలకు సంబంధించిన 36 గుంటలు విస్తీర్ణం గల భూమిని అదే గ్రామానికి చెందిన నీలం రవీందర్ అనే వ్యక్తి ధౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకుంటున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆరోపించారు. వాసాలమర్రి లోని 183 సర్వేలో 2013-14 సంవత్సరంలో అన్యాయం చేస్తూ కబ్జా చేసుకోవడం మంచి పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. గత ఇరవై రోజుల కిందట బాధిత దళిత కుటుంబాలు లక్ష్మపురం భిక్షపతి, చిన్నూరి పెంటయ్య, రామచంద్రం, దానయ్య, అండాలు, రమేష్‌లు జిల్లా కలెక్టర్ కు, స్థానిక ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసిన ఇంతవరకూ ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. అన్యాయం తమ ఇండ్లలోకి యంత్రాలతో వచ్చి గోడలు, ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినాగాని పట్టించుకోలేదని, దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అన్యాయం జరుగుతే ఊరుకునే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

# క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



కోదాడ (హుజూర్‌నగర్), మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో గురుకులాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి,వైస్ ప్రిన్సిపాల్ నంద నాయక్, పీఈటీ మధుసూదన్ తెలిపారు. తమ విద్యార్థులు కె ప్రవీణ్ కుమార్, విజ్ఞాన్, నితిన్ కుమార్, వీరలక్ష్మీనారాయణ, ఉదయ్, నరేందర్‌లు పలు క్రీడల్లో ప్రతిభ కనబర్చినట్లు వివరించారు.

# పసుపునూరి కుటుంబంను పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంనకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పసుపునూరి నాగభూషణం తల్లి ఇటీవల మరణించడంతో ,వారి కుటుంబంను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం పరామార్శించినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల వారి కుటుంబం సభ్యులకు మనోధైర్యంను కల్పించారు. వీరి వెంట భువనగిరి పట్టణంనకు చెందిన బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గోన్నారు.



# సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పక్షాన ప్రజలు నిలవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కొత్త ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని సందర్భంగా కోరారు. గ్రామాల్లోని పేద ప్రజలకు రేషన్ కార్డులు గృహలక్ష్మి పెన్షన్లు వెంటనే అర్హులను గుర్తించాలని కోరారు.డిసెంబర్ 26న నిర్వహించే సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడ వాడల ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మం డల కార్యదర్శి చాపల శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటే శ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, మండల నాయకులు గోసుకొండ లింగయ్య, బండమీది యాదయ్య పాండు ఈదులకంటి కైలాసం, దుబ్బ వెంకన్న, శంకర్, ఎండి జానీ, దయాకర్, పుల్కర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ చార్జీల తగ్గింపు అన్యాయం

## - కార్గో సెంటర్ ముందు నిరసన - స్టేషన్ మేనేజర్‌కు వినతి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే హమాలీ కూలి రేట్లు పెంచాల్సిన ఆర్టీసీ కార్గో హమాలి చార్జీలు తగ్గించడం అన్యాయమని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ పోర్టర్స్ హమాలి యూనియన్ డిపో గౌరవాధ్యక్షులు దండెం పల్లి సత్తయ్య అన్నారు. గురువారం నల్లగొండ ఆర్టిసి డిపోలోని కార్గో సెంటర్ ముందు హమాలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బస్ స్టేషన్ మేనేజర్ నరేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. గత 30 సంవత్సరాల పైగా బస్టాండ్లో సరుకులు పార్సల్స్ ఎగుమతి దిగుమతులు చేస్తూ జీవనోపాధి పొందు తున్నారని అన్నారు. ఆర్టీసీ గతంలో ఏఎన్ఎల్, ప్రస్తుతం కార్గో ద్వారా సరుకుల రవాణా జరిగే సందర్భంలో ఎగుమతి- దిగుమతులు చేస్తున్న హమాలీలకు సరైన కూలి రేట్లు చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ సంస్థ బుధవారం సాఫ్ట్ వేర్ మార్పు చేసి కనీస పార్సల్ రేటు గతంలో పది రూపాయలు ఉన్న కూలిని ఐదు రూపాయలకు తగ్గించడం అన్యాయమని అన్నారు. గతంలో ఒక పార్సెల్ కనీస రేటు 10 రూపాయలు ఉండి దాని బరువు పెరిగే కొద్దీ కూలి పెరుగుతుండేదని అన్నారు. ఇప్పుడు దానిని సగానికి తగ్గిస్తూ ఐదు రూపాయలు చేసి హమాలీల జీవనాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఆర్టీసీ సంస్థ పునరాలోచన చేసి గతంలో మాదిరిగా హమాలీల రేట్లు కనీస కూలి పది రూపాయలు, బరువు పెరిగే కొద్దీ కూలి పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టిఎస్‌ఆర్టిసి కార్గో పోటర్స్ హమాలి వర్కర్స్ యూనియన్ డిపో అధ్యక్షులు కట్ట శంకరయ్య కార్యదర్శి కొంగ అంజయ్య కోశాధికారి నర్సింహ, హమాలీలు మెరుగు యాదయ్య, శివమూర్తి, యాదగిరి, హుస్సేన్ కృష్ణయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేర సమీక్షా సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

గంజాయి, జూదం, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపిటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నెల 30న నిర్వహించే జాతీయ అదాలత్‌లో రాజి పడదగిన చిన్న, చిన్న కేసులలో సత్వర న్యాయం జరుగుతుందని, కక్షి దారులకు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్, సి.ఐ.లు మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ బేషరుదుగా క్షమాపణ చెప్పాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్ రెడ్డి నివాసములో విలేకరులతో మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల మాయలో ముంచినట్లు వాపోయారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కిషోర్ అక్రమ ఇసుక దందా, దళిత బందులో పర్సంటేజీలు, రైతుల హత్యలు, భూ దందాలతో కోట్ల రూపాయలు సంపాదించారని విమర్శించారు. పది నెలల్లోనే బై ఎలక్షన్లు వస్తాయని నేనే మళ్ళీ ఎమ్మెల్యే అవుతానని చెప్పడం నిండు సభలో మాట్లాడడం, అతని అహంకారం, అవివేకానికి నిదర్శనమని అన్నారు. తన చుట్టూ తిరుగుతున్న పార్టీ నాయకులే తన ఓటమికి కారకులయ్యారని తెలుసుకోలేకపోవడం అతని మూర?త్వమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 52, వేల మెజార్టీతో, మందుల సామెల్ గెలిపించినట్లు పేర్కొన్నారు. అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు రాహుల్, ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి, రాంబాబు యాదవ్, అజయ్ కుమార్, కొండరాజు, ముత్యాల వెంకన్న, గంగరాజు యాదవ్, వెంకన్న, అక్కినపల్లి రాములు, శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు.

# మైనింగ్ ద్వారా తెలంగాణకు ఆదాయం పెంచాలి





- కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వీ.ఎల్ కాంతారావు
- సీసీఐ ఫ్యాక్టరీలో మైనింగ్ ఏరియా పరిశీలన
- నేడు హైదరాబాద్‌లో రాష్ట్రాస్థాయి సమావేశం



మైనింగ్ టెండర్లు పూర్తి

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(డిసెంబర్21):సహజసిద్ధమైన మైనింగ్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం పెంచేందుకు యక్షన్ ప్లాన్ సిద్ధం చేసున్నట్లు కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వీ.ఎల్ కాంతారావు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ శివారులో ఉన్న కేంద్రప్రభుత్వ సంస్థ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ఫ్యాక్టరీని ఆయన సందర్శించారు. ముందుగా ఆయన ఫ్యాక్టరీ జనరల్ ఏరియాను పరిశీలించారు. అనంతరం ఆయా ఫ్యాక్టరీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్‌కు సంబంధించి ఎలాంటి ఆదాయం సమకుర్చుకోలేదని పేర్కొన్నారు. దేశంలోని ఒరిస్సా రాష్ట్రంలో 8సంవత్సరాల్లో మైనింగ్ టెండర్లు వేయడం ద్వారా ఆ రాష్ట్రానికి 40 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. దేశంలోని ఆయా రాష్ట్రాల్లో 400 మైనింగ్ టెండర్లు అయ్యినట్లు తెలిపారు.తెలంగాణాలో ఇప్పటి వరకు ఒక్క టెండర్ కూడా పూర్తికాలేదని అన్నారు.రాష్ట్రంలో ఉన్న మైనింగ్ టెండర్లు పూర్తి చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తోందన్నారు.మహారాష్ట్రలో లైమ్ స్టోన్ టెండర్ల ద్వారా ఆ రాష్ట్రానికి 100 శాతం ఆదాయం సమకురిందని చెప్పారు. తెలంగాణా శాతం ఆదాయం సమకురిందని చెప్పారు. తెలంగాణా మాత్రం కేవలం 15 శాతం మాత్రమే ఆదాయం వచ్చిందని అన్నారు.తెలంగాణాలో మైనింగ్ పుష్కలంగా ఉన్న ఎందుకు టెండర్లు వేయడం లేదనే విషయంపై చర్చిస్తామని తెలిపారు.

★నేడు హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి సమావేశం...

కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నేడు రాష్ట్రా స్థాయి ఉన్నతాధికారుల సమావేశం

నిర్వహిస్తున్నటు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్.కాంతారావు తెలిపారు.రాష్ట్రంలో మైనింగ్‌కు సంబంధించి పూర్తి సమాచారంతో సమావేశం ఉంటుందని తెలిపారు.ఎందుకు టెండర్లు వేయడం లేదు అనే అంశంపై కూడా చర్చిస్తామన్నారు.మైనింగ్ టెండర్లు వేయడం ద్వారా రాష్ట్రా ప్రభుతానికే ఆదాయం వ స్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఐ కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధి అమిత్ రంజన్,వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,మైన్స్ ఎడి జాకబ్,డీఆర్‌డిఓ కృష్ణన్,తహసీల్దార్ తారాసింగ్,ఆర్ఐ రాజిరెడ్డి,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి చేశాం

వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 21): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అతిపురాతనమైన స్వయంభు శ్రీబాలజీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం(రేపు) జరిగే ముక్కోటి ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ దేవాలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉత్తరద్వార ం నుంచి స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున క్యూలైన్ ఏర్పాటు చేశామని, తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఉదయం 3:30గంటలకు మూల విరాట్‌కు సమస్త గ్రహదోషాలు తొలిగి లక్ష్మికటాక్షం పొందడానికై దివ్యమైన పంచ అమృతాలు-సుగంధ ద్రవ్యలతో విశేష అభిషేకం అనంతరం వస్త్రాలంకరణ, సువర్ణ పుష్ప అర్చన నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు యాదవల్లి వినయ్‌శర్మ తెలిపారు. గోత్రానమాలతో స్వామివారికి అభిషేకం-అర్చన చేయించద లచిన వారు రూ.150 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. భక్తులు ఈ బృహత్ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

బాచుపలి సి.పి.ఐ మండల కార్యదర్శి శ్రీనివాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ : 82, 87,191, రాజీవ్ గృహకల్ప, సర్వే నెంబర్: 191 - అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న కబ్జాల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ కలెక్టర్ ను కోరారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో సి.పి.ఐ కలెక్టర్ కు పిర్యాదు చేయగా, వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని శ్రీనివాసు వెల్లడిస్తూ, కలెక్టర్ ఆదేశాల మేరకు బాచుపల్లి మండల రెవన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు కలిసి సర్వే నెంబర్:191 అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కబ్జా చేసిన బ్లూ షిట్లను తొలగించినా, తెల్లవారక ముందే తిరిగి వాటిని యదావిధిగా పెట్టి ఆక్రమించారని ఆయన పేర్కొంటూ, దీనిని ప్రస్తుత పాలకవర్గం దగ్గర ఉండి చేపిస్తున్నట్టు తెలుస్తున్నదన్నారు. అలాగే, నిజాంపేట్ సర్వే నెంబర్:191 రాజీవ్ గృహకల్ప బస్ స్టాప్ తొలగించి, తప్పుడు పత్రాలతో (జీఓ నెంబర్ :59) రిజిస్ట్రేషన్ చేసుకొని జీ ప్లస్ టు పర్మిషన్ తీసుకుని కమర్షియల్ భవనాన్ని నిర్మిస్తున్నా, జీ ప్లస్ ఫైవ్ నిర్మాణాలు చేసినా ఏ అధికారి అటు వైపు చూడటం లేదన్నారు. అదేవిధంగా, నిజాంపేట్ సర్వే నెంబర్: 87లోని ప్రభుత్వ భూమిని గతంలో కమిషనర్ గోపి వెజిటేబుల్ మార్కెట్ కు కేటాయించగా దానిని ఇప్పుడు కొంత మంది కబ్జాచేస్తు న్నారన్నారు. ఆ స్థలంలో కంటైనర్ వేసి నెల రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడటం లేదని శ్రీనివాస్ విమర్శించారు. అంతేకాకుండా, నిజాంపేట్ సర్వే నెంబర్: 82లో గతంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పార్కు కు కేటాయించిన స్థలంలో ఇప్పుడు కొంత మంది కబ్జాదారులు తప్పుడు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని కూడా శ్రీనివాస్ పేర్కొంటూ, అయిన్న రెవన్యూ అధికారులు గానీ మున్సిపల్ అధికారులు గానీ ఉలుకూ పలుకూ లేకుండా ఉండటం శోచనీయమన్నారు. దీని వెనకాల బిఆర్ఎస్ నాయకులున్నట్టు ప్రచారం జరుగుతున్నదని, వొత్తిడి తెస్తున్నారు అని ఈ సంఘటన వల్ల తెలుస్తుంది అని అన్నారు. అందువల్ల వీటి పై జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని, ప్రజోపయోగ పనులకు వినియోగించాలని శ్రీనివాస్ సూచించారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో, కార్యదర్శి బి.భరత్ కుమార్ కోశాధికారి ఈఎస్ఎస్ గ్రికాంత్, ఉపాధ్యక్షుడు - ఎస్. హరి,వైస్ ప్రెసిడెంట్ (మహిళలు) వి.శ్రీదేవి ,జాయింట్ సెక్రటరీ - 1 పి. శ్రీచంద్ జాయింట్ సెక్రటరీ - ఐఐఐ డి. రజిని, జాయింట్ సెక్రటరీ -ఐ౧ (మహిళలు) ఐ. పారిజాతం, ఈఖఈఅ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సురేష్, కార్యనిర్వాహక సభ్యుడు - 1 ఎన్. అనిల్ కుమార్, కార్యనిర్వాహక సభ్యుడు - ( ఐ౧) కె. కార్తీక్ కార్యనిర్వాహక సభ్యురాలు - ( ఎ౧) డి అన్నపూర్ణ కలెక్రరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్ దాస్ మినిస్టరియల్ ఫోరమ్ సభ్యులుఅక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన రాంగోపాల్‌రెడ్డి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 21): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేను వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాంగోపాల్‌రెడ్డి కలిశారు. గురువారం ఢిల్లీలో మాణిక్‌రావు ఠాక్రె చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రె క్రీయాశీలక పాత్ర పోషించారని తెలిపారు. వికారాబాద్ జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలోని వికారాబాద్, పరిగి,తాండూర్ ప్రాంతాలలో గంజాయి సంస్కృతి కనిపిస్తుందని, దీనికి యువత అలవాటు పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దీనిని మొగ్గలోనే తుంచేయాలని అన్నారు. మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్ర ప్రభుత్వం కూడాకట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. మత్తు పదార్థాలకు ముఖ్యంగా స్కూల్, కాలేజీ విద్యార్థులు ఆకర్షితులయ్యే అవకాశం ఉన్నందున, విద్యా సంస్థలలో డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి వారానికి ఒకసారి సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు దీనిపట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతినెల జిల్లా స్థాయిలో కూడా సమావేశం నిర్వహించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.విద్యా సంస్థలతో పాటు మహిళా సంఘాలు, లోకల్ బాడీలలో కూడా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించాలన్నారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.... రైతులు తమ పంట పొలాల్లో గంజాయి మొక్కలు పెంచకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. గంజాయి పెంచే రైతులకు ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు అందవని తెలియపరచాలని సూచించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు రాకుండా నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడే అవకాశం ఉన్నందున అన్ని పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 25 డ్రగ్స్ కేసులు నమోదు చేసి 128 మందిపై చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా నిర్వహించే ఈవెంట్లలో మాదకద్రవ్యాలు వినియోగించరాదని సూచించారు. జిల్లాలో డ్రస్సును అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ ఫారెస్టు ఎక్సైజ్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పనిచేసి ఎలాంటి సమాచారం అందిన వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజ్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, అగ్రికల్చర్,రెవెన్యూ, సంక్షేమ శాఖల సహాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అనారోగ్యపీడితుడికి సాయం

## వాసవీ క్లబ్ ఔదార్యం






కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : ఆజాద్ నగర్‌కు చెందిన ఆదినారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వాసవీ క్లబ్ నాయకుడు ఇమ్మడి సతీష్‌బాబు తన కుమార్తె ఆముక్తమాల్యద జన్మదినం సందర్భంగా నిత్యావసర సామాగ్రిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఆదినారాయణకు కావలసిన మందులు, నెలకు సరిపడ నిత్యవసర వస్తువులు అందజేసినట్లు ఇమ్మడి సతీష్‌బాబు, ఇమ్మడి సంధ్యారాణి, బేబీ ఆముక్త మాల్యద వివరించారు. వాసవీ క్లబ్ నాయకులు సేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, జగిని ప్రసాద్, హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, రంగా కోటేశ్వరరావు, సాయి, శ్రీకాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : త్రిపురవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి బాధిత కుటుంబానికి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# న్యాయం చేయాలని వాటర్ ట్యాంక్ ఎక్కిన వృద్ధురాలు

నడిగూడెం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గాంధీ పార్క్‌లో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్‌ను మండల కేంద్రానికి చెందిన గుంజ అచ్చమ్మ ఎక్కిన సంఘటన గురువారం తెల్లవారుజామున కలకలం రేపింది.గత నవంబర్ నెలలో భార్యాభర్తల పంచాయతీలో జరిగిన దాడిలో తీవ్ర గాయాల పాలైన తన కొడుకును ఇంత దారుణమైన పరిస్థితి తీసుకొచ్చిన వారిపై కేసులు పెట్టిన పోలీసులు తమకు న్యాయం చేయట్లేదని గ్రామంలోగల వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న స్దానిక ఎస్సై ఏడుకొండలు హుటాహుటిన సంఘటన సంఘటన స్థలానని చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని , దాడి చేసిన వారిని తప్పక అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో వాటర్ ట్యాంక్ ఎక్కిన మహిళ అచ్చమ్మను కిందకు దించారు.సంఘటన స్దలంలో ఒక్కసారిగా ఎల్లయ్య భార్య, కూతురు కుమారుడు కంటనీరు పెట్టుకోవడంతో అక్కడ ఉన్న అందరి హృదయాలను కలచివేసిందని బాధితుడికి న్యాయం జరగాలని ప్రజలు కోరారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలని

# బిసి విద్యార్థి యువజన సంఘాల డిమాండ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని బిసి విద్యార్థి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో మాట్లాడుకొని నిర్ణయం తీసుకొని తమ కోరికని తెలియజేస్తూ అదిస్థానాన్ని, పలువురి ముఖ్య నాయకులను వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లుట్ల మహేష్,బంటు బద్రి, చెవిటి సూర్య,ఇరుగు కిరణ్, బొల్క సైదులు యాదవ్, మడ్డి శ్రవణ్ గౌడ్,కొరివి గంగయ్య, కొంగల నరేష్ యాదవ్, బంటు క్రాంతి, రాము, దేవరకొండ మహేష్, మల్లయ్య, జటంగి గణేష్, ఇరుగు కృష్ణ, మరికంటి అశోక్, మనోజ్, ఉపేందర్, సుమన్, బొల్క మల్లయ్య, గోరంట్ల బాబు, శ్రీశైలం, మహేందర్, మనోజ్ కుమార్, సుమన్, సందీప్, సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మౌలిక అభివృద్ధితో పాటు

# నైతిక అభివృద్ధి ఉంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యం

## హిందుస్థాన్ సమసమాజ పార్టీ అధ్యక్షుడు హజారి శ్రీనివాస్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సమాజంలో నేటి రాజకీయ పరిణామ పరిస్థితులు ఎంత దయానీయకంగా ఉన్నాయని అందువలన మౌలిక అభివృద్ధితోపాటు నైతిక అభివృద్ధి చెందుతూనే నిజమైన అభివృద్ధి ఏర్పడుతుందని హిందుస్థాన్ సమసమాజ పార్టీ అధ్యక్షుడు హజారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ సమాజంలోసరికొత్త రాజకీయ వ్యవస్థను నిర్మాణం చేయడానికి, సామాజిక ప్రజా విప్లవాన్ని తీసుకొని రావడానికి హిందుస్థాన్ సమ సమాజ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 1985 నుండి నేటి వరకు వివిధ సామాజిక సేవా సంస్థలతోపాటు భారతీయ జనతా పార్టీలోనీ వివిధ హోదాలలో పని చేసి ఉంటినని అన్నారు. నా యొక్క సుదీర్ఘ సామాజిక రాజకీయ ప్రస్తావన అనుభవంతో బిజెపిలో ఉన్నటువంటి సిద్ధాంత పరగమైన సంస్థాగతమైన వైఫల్యాల వలన గత ఆరు నెలల క్రితం బయటికి వెళ్లి హిందుస్థాన్ సమ సమాజ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెడతామని, ప్రజలు పార్టీని ఆశీర్వదించి అభ్యర్థులను గెలిపించాలని కోరినారు.



## డిసెంబర్ 28 నుంచి 30 వరకు కలకత్తాలో జరిగే

# ఆల్ ఇండియా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఈ నెల 28 నుంచి 30 వరకు కలకత్తా నగరంలో జరిగేఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు 14వ మహాసభల పోస్టల్‌ను గురువారం మండల కేంద్రంలో సీనియర్ న్యాయవాది యాపాల కృష్ణారెడ్డి, బార్ ప్రెసిడెంట్ శోభన్ బాబు ఆవిష్కరించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ లాయర్ల సంక్షేమం కోసం ఐదు సంవత్సరాల పాటు పడుతుందని మహాసభలు జయప్రదం కావాలని వారు అన్నారు. రాబోయే కాలంలో న్యాయవాదుల సంక్షేమ కోసం పోరాటాలు నిర్వహించాలని, యాపాల కృష్ణారెడ్డి, శోభన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని న్యాయవాదుల ఆత్మ రక్షణ కోసం రక్షణ చట్టాన్ని దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు హాలిడే మహాసభలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్,ఉయ్యాల హనుమంతు,కేమ రామదాసు, ఎండి మజీద్, బార్ కార్యదర్శి నకరికంటి మొగులయ్య, ఉపాధ్యక్షులు శ్రీశైలం, దినేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 21,87,266.

# పెరుమాళ్లను దర్శించుకున్న అయ్యప్ప స్వాములు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం ఉమ్మంతలపల్లి గ్రామంలో పూర్వము నీటి వాగులో దొరికిన చిన్న విగ్రహము గ్రామస్తులు గ్రామంలో మందిరము ఏర్పాటు చేశారు. పెరుమాళ్ అంటే కలియుగ వెంకటేశ్వర స్వామి ఈ ఉమ్మంతాలపెల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు పలహార బండ్లతో ఊరేగిస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారము 100 సంవత్సరాల పైనే మా పూర్వీకులు చెప్పారని చిన్న రాయ విగ్రహం దొరికిందని ఇప్పుడు మనిషిలోతు అయ్యిందని వారు తెలిపారు. ఈరోజు గురువారం అయ్యప్ప స్వాములు దర్శించుకున్నారు. పోల అశోక్, కోటయ్య, నాగాచారి, శంకరాచారి, ఇంద్రకంటి మహేష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా పున్న లింగస్వామి అయ్యప్ప పూజా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం కిల్లోజు దయాకర్ శ్వేతా దంపతులు అన్నదాన కార్యక్రమాలన్ని నిర్వహించారు. ఆలయంలో మహా హారతి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు, రామ జన్మభూమి నుంచి విచ్చేసిన అక్షింతల కలశానికి ప్రత్యేక పూజలు, ప్రార్థలను చేశారు. అనంతరం దయాకర్, శ్వేతా దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కాంబోజు మహేందర్, మొగుళ్ళపల్లి సోమయ్య, గడ్డం నర్సింహా, గుండ బాలాజీ, చెరుకు వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సామేల్‌ను నిందించడం కిషోర్ అహంకారానికి నిదర్శనం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను నిందించడం గాదరి కిషోర్ అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, సిపిఐ బాధ్యులు చేడ చంద్రయ్య అన్నారు. గురువారం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా అధికారం పోయిందన్న అక్కసుతో కిషోర్ కుమార్ నికార్సైన ఉద్యమకారుడు సామేలును వేలు ఎత్తి చూపడాన్ని ప్రజలు ఛీకొడుతున్నారని అన్నారు. గాదరి కిషోర్ కుమార్ ఇసుకను పూర్తిగా కొల్లగొట్టారని, దొంగ నోట్ల దందాకు పాల్పడి కోట్లు సంపాదించారని అన్నారు. సామేల్ పై అడ్డగోలుగా మాట్లాడడం సబబు కాదని అన్నారు. సుమారం 50 వేల పైన ఓట్ల మెజార్టీతో గెలిచిన సామెల్‌ను నిందించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆనాటి రజకారులను, నైజాం తొత్తులను తరిమినట్లు తరిమిన కిషోర్ కు బుద్ధి రాలేదని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మెంట సురేష్, అవిశెట్టి కిరణ్, ఎండి సమీర్, కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, చిప్పలపల్లి యాదగిరి, బుషిపాక రమేష్, నిమ్మల శ్రీను, సందీస్, నరేష్, జక్కుల రాము యాదవ్, బాలరాజు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రధమ కర్తవ్యంగా భావిస్తూ పేద ప్రజలకు ఆపద సమయంలో ఆసరాగా నిలుస్తున్న సేవా సంస్థ నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్. మరొకసారి తమ ఉధారతను చాటుకున్నారు. శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామానికి చెందిన నిరు పేద కుటుంబం అయిన గందమల్ల మదన్ తేజ ఉపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో భాదపడుతూ నల్లగొండలోని ఐకాన్ హస్పిటల్‌లో చికిత్స పోందుతుండగా ఈ విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ప్రతినిధులు గురువారం ఐకాన్ హస్పిటల్‌లో వ్యక్తిని పరామర్శించి చికిత్స నిమిత్తం రూ. 20,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో ఆసరాగా నిలిచినందుకు మదన్ తేజ కుటుంబ సభ్యులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సంర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామాన్నారు. 204 మంది ప్రతి నెల 200 రూపాయలు సహాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, రాసమల్ల శ్రీను, ప్రవీణ్, శ్రీకాంత్, సైదులు, శ్రవణ్ తదితరులు పాల్గోన్నారు.

# కొత్త ప్రభుత్వం విద్య వ్యవస్థ పై సమీక్ష జరపాలి

## – టిఎస్యూటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కొత్త ప్రభుత్వం విద్య వ్యవస్థపై సమీక్ష జరపాలని టిఎస్యూటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్యూటిఎఫ్) మండల మహాసభలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలో పరిస్థితి స్కాంవెండర్‌లు లేకుండా నడుస్తున్నాయని, పాఠశాలలు ఊడ్చేవారు, తాళాలు తీసేవారు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాక ఉపాధ్యాయ ఖాళీలను భర్తి చేయాలని ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లల ప్రగతిని పెంచాలని తెలియజేశారు. మనఊరు–మనబడి కార్యక్రమాలు పాఠశాలల్లో కుంటుపడ్డాయని అన్నారు. ప్రభుత్వం మారడంతో పనులు ఎక్కడకిక్కడే స్తంభించాయని అన్నారు. కొత్త ప్రభుత్వం విద్యపట్ల సమీక్ష జరిపి ప్రమేషన్లు, బదిలీలు జరపాలని కోరారు. ఇప్పుడు జరుగుతున్న తొలిమెట్టు, ఉన్నతి ఉపాధ్యాయులు నిమగ్నమై కష్టపడుతున్నారని, పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకులుగా మైలారపు వెంకన్న, జిల్లా కార్యాదర్శి, మండల అధ్యకులు రాంజి, ప్రధాన కార్యదర్శి బండ్ల రమేష్, కోశాధికారి వీరేందర్, గోవిందు, వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ధర్నాలో పాల్గోన్న చిలుకమారి గణేష్ మాదిగా



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 21వ తేదిన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎంఆర్‌పిఎస్ (టిఎస్) ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమమును నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమమునకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం నుండి చిలుకమారి గణాష్ మాది గా పాల్గోని మాటలాడుతు మాదిగల చిరకాలిక కోరిక వర్గీకరణ సాధననే లక్ష్యంగా జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిన దని, ఈ పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేసారు. లేని యెడల వచ్చే పార్లమెంట్ ఎన్ని కలలో మాదిగలు తమ ఓటు హక్కు ద్వార తగిన బుద్ది చేప్పుతామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## మాలాదారుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు ఇస్లావత్ పద్మ పూలు సింగ్‌నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రోటిగడ్డతండా గ్రామపంచాయతీలో శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఆంజనేయ మాల వేసిన మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు. స్వాములు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగుకు బయలుదేరారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు ఇస్లావత్ లాలు, నేనావత్ పకీరా, రవీందర్, రమేష్, రాజు, స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలాధారణ భక్తులకు అన్నదానం

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో సముద్రాల మహేష్‌అనూష దంపతులతో పాటు రమావత్ భీమ్ సింగ్, లలిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి పై దంపతులు సహకరించినందుకు వారిని అయ్యప్ప మాలధారణ గురు స్వాములు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి గురు స్వామి, కట్ట వెంకటరెడ్డి స్వామి, కృష్ణస్వామి, శ్రీను స్వామి, నగేష్ స్వామి, గోపి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లీయో క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



రామన్నపేట, మేజర్ న్యూస్ : రామన్నపేట లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు, జిల్లా కోఆర్డినేటర్ బోడ్డు వెంకటేశం ఆధ్వర్యంలో గురువారం లీయో క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావుల తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా పగుడాల వివేక వర్ధన్, ప్రధాన కార్యదర్శిగా నెల్లూట్లా యశ్వంత్, కోశాధికారి, రాపోలు అభినవ్‌లతో పాటు 40 మంది విద్యార్థులతో నూతన లీయో క్లబ్ ఏర్పాటు చేశారు.

సూర్య
శుక్రవారం
22 డిసెంబర్ 2023

# ఉపరాష్ట్రపతిని కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గు చేటు...

## రాజ్యసభ చైర్మన్ జగదీప్ దస్కర్‌కి బేషరతుగా రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 21):టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ,రాజ్యసభ సభ్యులు ఉప రాష్ట్రపతి జగదీప్ దంతర్ ని కించపరుస్తూ ఇండియా కూటమి, కాంగ్రెస్ సంబంధించిన అధ్యక్షులు రాహుల్ గాంధీ వీడియో తీసి కించ పరచడం సిగ్గు చేటని చేవెళ్ల పార్లమెంట్ మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాహుల్ గాంధీ చర్యలను ఖండిస్తూ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో డైరీ ఫార్మ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డిలు మాట్లాడుతూ... ఉపరాష్ట్రపతిని ఈ విధంగా వీడియోలు తీయడం అనేది యావత్ భారతదేశాన్ని కించపరిచే విధంగా ఇండియా కూటమి సభ్యులు వ్యవహరించడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ భారత దేశ గౌరవాన్ని దిగజార్చారని, విదేశాల్లో ఉండి చదువుకున్నటువంటి రాహుల్ గాంధీకి భారత దేశ చరిత్ర తెలియదని వారు మండిపడ్డారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దస్కర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పి తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ చరిత్రలో ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా గౌరవ స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ ను అగౌరపరిచిన దాఖలాలు లేవని, జాతీయ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడిలాగా వీడియో తీసి పెట్టడం సిగ్గుచేటు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ , మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై . శ్రీధర్ , పార్లమెంట్ కన్వీనర్ నారాగుడెం మల్లారెడ్డి , కోకనూర్ మహాలింగంగౌడ్ , బొక్క బాల్ రెడ్డి , కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ , కాడెం సుధాకర్‌డి. లక్ష్మీనారాయణ ,ఆర్.రాజశేఖర్,ఎన్. జగన్‌జోగి వెండి , నాగేష్ యాదవ్ , రవి , శ్రీనివాస్ గౌడ్, అడికె జనార్ధన్ , నిఖిల్, బాబురావు యాదవ్ , బీరప్ప , బిక్షపతి యాదవ్ , రావుల జగన్ , భాస్కర్ రెడ్డి, ఈ.వేణుగోపాల్ , రాఘవరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి రూ. 100501ల విరాళం అందజేత

★విరాళదాత మూడావత్ గబ్రునాయక్ ను సత్కరించిన అయ్యప్ప మాలధారణ భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 21): నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో చేపట్టిన అయ్యప్ప సన్నిదాన నిర్మాణానికి మండల పరిధిలోని చాకలిదానిగుట్టతాండకు చెందిన యువనాయకులు మూడావత్ గబ్రు నాయక్ 100501 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం హనుమాన్ ఆలయంలో మాలధారణ చేపట్టిన భక్తులతో కలిసి గబ్రునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సన్నిదాన నిర్మాణానికి తనవంతు తోడ్పాటుగా లక్షా 501 రూపాయల విరాళం చెక్కును మాలధారణ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాలధారణ భక్తులు విరాళదాతను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా చాకలిదానిగుట్టతాండ సర్పంచ్ రాజునాయక్ అయ్యప్ప స్వాముల సన్నిదాన నిర్మాణానికి 51వేల రూపాయల విరాళం అందజేశారు. మాలధారణ భక్తులు సర్పంచ్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు రాజశేఖర్, సాంబయ్య, అంజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 19 : తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని.. అలాగే నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పోలేపల్లి, సింగంపల్లి, శెట్టిపల్లి, మాలెపల్లి సర్పంచ్ లు గోదాదేవి సత్యం, బలరాం, ప్రేమలత నరసింహ కోరారు. గురువారం వారు ఆమనగల్లులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా ఎదిగిన కసిరెడ్డి నారాయణరెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చి మచ్చలేని నేతగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన ఠాగూర్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వీరు ఎంతో అభివృద్ధి చేస్తారని వారన్నారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో నారాయణరెడ్డి కి రేవంత్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 ఆమనగల్లు పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రీన్ మేకర్ అసోసియేషన్ సభ్యులు చారిజబుల్ మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడి పేద విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ సంస్థ సేవలు అందిస్తుందని,తమ సేవా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటయ్య అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్ రవి కిరణ్ మల్లేష్ లక్ష్మణ్ నరసింహ రంగారావు దినేష్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 21 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఉదయ నగర్ కాలనీ చెందిన మారోజు గోదవరమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుడు నాగిళ్ళజగన్ చేతుల మీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, దార్ల వినోద్, వనం శేఖర్, గుజ్జరి శ్రీను, తదితరులుపాల్గొన్నారు.

## ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



### బోళ్ల యాదగిరి ముదిరాజ్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కి ఎమ్మెల్సీ ఇవ్వాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యాక్షులు బోళ్ళ యాదగిరి ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గత అసెంబ్లి ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉద్యమకారులను ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకవచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని యాదగిరి ముదిరాజ్ అన్నారు. అధికార పార్టీ బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఠాగూర్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ గెలిపే ముఖ్యంగా పనిచేసిన వారికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు గెలుపే ధ్యేయంగా బాలాజీ సింగ్ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ గత ప్రభుత్వం పై పోరాటం చేశారని యాదగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్త రేషన్‌కార్డుల ప్రకటన హర్షణీయం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం హర్షణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్‌కుమార్ అన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది నిరుపేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రేషన్ బియ్యం రాక తిండిలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారని, కూతురు వివాహం చేస్తే ఆమె వివరాలను రేషన్‌కార్డుల నుంచి తొలగించిన అధికారులు అత్తగారిం ఇంట్లోగల రేషన్‌కార్డులో నమోదు చేయలేకపోయారని తద్వారా ఎంతో మంది లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం మారడంతో రేషన్‌కార్డుల మంజూరుపట్ల కదలిక వచ్చిందని, ఇప్పటికైనా నిరుపేదలు రేషన్‌కార్డులు రావడం హర్షణీయమన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి డోకూరి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 21) : మండల పరిదిలోని మాధాయిపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గుళ్ళ మణెమ్మ యాదయ్య దంపతుల కుమార్తె రజిత వివాహం నిక్షయం కాగా మణెమ్మ యాదయ్యల ఆర్థిక పరిస్థితి స్థానిక నాయకులు బయ్య రవికుమార్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి రజిత వివాహానికి తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సాహాయం అందజేశారు. అదేవిధంగా గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆయిల్ రాఘవేందర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాహయం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, స్థానిక నాయకులు భయ్యా రవికుమార్, చిలకం ఆంజనేయులు, టి భాస్కర్, వార్డు సభ్యులు ఎం. ఎల్లయ్య, నాయకులు చిలకం రామస్వామి, ఎం.అశోక్, సి రవి, బి అంజయ్య, సి రవి, కోనేటి దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తుకు ఆహ్వానం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 21) ః చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి గురువారం ఓ ప్రకనటలో తెలిపారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో పనిచేసేందుకు ఒక అటెండర్, ఒక వాచ్‌మెన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు కోరడం జరిగిందన్నారు. ఈ పోస్టుల దరఖాస్తుకు 10వ తరగతి పూర్తి చేసిన వారు అర్హులని, ఉద్యోగంలో చేరిన వారికి ప్రతి నెల వేతనం రూ.9750 ఇవ్వడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంకు చెందిన వారై ఉండాలని, అసక్తి ఉన్నవారు ఈనెల 26వ తేది వరకు చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100439368లకు సంప్రదించాలన్నారు.

# సైదాపూర్‌లో "క్రీస్తు జన్మదిన"వేడుకలు



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : "క్రీస్తు జన్మదిన "వేడుకలననుసరించి యాదగిరిగుట్ట మండల పరిదిలోని సైదాపూర్ గ్రామములో గడప గడపకు "క్రీస్తు జనన"సువార్తను వివరిస్తు,అందుకు సంబందించిన కరపత్రాలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఇలోకంనకు క్రీస్తే సత్యం,మార్గంను చూపే దేవుడని,అయన చూపిన ప్రేమ మార్గంలో అందరం పయనించాలని పిలుపునిచ్చారు.ఆనంతరం క్రీస్తు జానపద గాతాసువార్త దండు, విశ్వాస యువ దండు,పలువురు విశ్వాసులు క్రీస్మస్ గాతాలు పాడుతు ఎంతో ఉత్సాహంగా పాల్గోన్నారు.

# ఆలేరులో "క్రీస్తు సంబరాలు" నిర్వహించిన క్రిస్టియన్స్



భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ : ఈనెల 25వ తేదిన "క్రీస్తు జనన"మహోత్సవంను జరుపుకుంటున్న సందర్భంగా ముందుగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఆలేరు పట్టణంలోని పాస్టర్లు ,భక్తులు క్యారల్స్‌ను నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతు క్రీస్తు జనన పాటలను పాడుతు సంతోషంతో యేషయ్యను అందరిండ్లకు ఆహ్వానిస్తు ముందుకు సాగినారు.ఈ క్రమములో ఆలేరు మున్సిపాల్ కౌన్సిలర్ గుత్త శమంతరెడ్డికి క్రీస్తు జనన శూభాకాంక్షలు తెల్పారు.వారు పాస్టర్ల అందించిన అ యేసయ్య దీవెనలను ఆందుకున్నారు.ఈ కార్యక్రమములో యవనస్థులు,ప్రజలు పాల్గోన్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య. ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు.

# సమాజంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డుకాదు

## దివ్యాంగురాలు, మౌత్ పెయింటర్ శ్రీలేఖ

## కిట్స్ కళాశాలలో అవగాహన సదస్సు







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సమాజంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డుకాదని దివ్యాంగురాలు, మౌత్ పెయింటర్ శ్రీలేఖ అన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అంగవైకల్యం ఉన్నప్పటికీ నోటితో పెయింటింగ్స్ వేస్తున్న శ్రీలేఖను పలువురు అభినందించారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, నీలా అరుణాదేవి, పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గాంధీ, నాగార్జునరావు, రామలింగేశ్వరరావు, పోతుగంటి పద్మ, రవీంద్రరెడ్డి, చెన్నకేశవరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా గురువారం కర్ణ శ్రీనివాసరావు - జనేలి దంపతులు అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్న దానము నిర్వహించడము మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, పెద్ద గొని రమేష్ గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుధీర్, తొర్పునూరి నాగరాజు, పల్సాం రాజేష్, మాదాని సంపత్, జిట్ట కృష్ణ, బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమం లో భాగంగా గురువారం అయ్యప్ప మాలదారులకు డాక్టర్ శ్వేతా ప్రియాంక ౨ సుధీర్ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి, పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు. నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

# ప్రముఖ వ్యాపారి నాగభూషణంను పరామార్శించిన షానూర్ బాబా



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి నాగభూషణం తల్లి పరమపాదించడంతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, రాష్ట్ర కమిటి సభ్యులు కలసి పరామార్శించినారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్ పాల్గోన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



హాలియా, మేజర్‌న్యూస్ : పట్టణం నందు నిడమనూరు మండలం, వెనిగండ్ల గ్రామ వాస్తవ్యులు కట్టెబోయిన రవికుమార్ యాదవ్ కుమార్తె సౌమ్య - శివ ప్రసాద్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. ఈ కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ పురుషోత్తం,పెద్దవూర యం.పి.పి సుందర్ రెడ్డి, రాష్ట్ర బి.ఆర్.యస్ నాయకులు గోన విష్ణు వర్ధన్ రావు,కెవి రామారావు,మిర్యాలగూడ ఏజిపి ఉన్నం సత్యనారాయణ, నిడమనూరు ఏజిపి పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ యం.పి.పి పెద్దిరాజు, నిడమనూరు పియేసియస్ డైరెక్టర్ జానయ్య గౌడ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, హాజరీగూడెం ఉప సర్పంచ్ జలీల్, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, అంజాద్ ఖాన్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కట్టెబోయిన రవికుమార్ యాదవ్ కుమార్తె సౌమ్య తేజస్విని - సంద్రాల



ఏడుకొండలు యాదవ్ కుమారుడు శివ ప్రసాద్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, కట్టెబోయిన గోవర్ధన్ యాదవ్, సురభి రాంబాబు, మండలి రవికుమార్, మాజీ సర్పంచ్ జంగిలి మల్లయ్య, తిరుమలేష్, నాగేండ్ల వెంకటరెడ్డి, రావుల లింగయ్య, కిలారి కృష్ణ, రావిల్ల చెన్నయ్య, మేకపోతుల కార్తీక్, వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బీసీ కులగణ చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని**

# సిఎం రేవంత్ రెడ్డికి వినతి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీసీల ప్రతినిధి బృందం

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణను చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ ప్రతినిధుల బృందంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ ప్రతినిధుల బృందంతో కలిసి బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీల సమస్యల పరిస్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బీసీ కులగణనను చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని అ తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీ విద్యార్థుల పూర్తి బోధనా రుసుములు చెల్లించాలని,బీసీ గురుకులకు పక్క భవనాలు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలను పెంచాలని కోరారు. మా అభ్యర్థనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి



బీసీల అంశాలు, కులగణనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగ ఉంటుంది అని అన్నారు.

# ముఖ్యమంత్రి గారు దళిత బంధు గ్రౌండింగ్ చేయుటకు ఆదేశాలు ఇవ్వండి



## అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులు 1055 మందికి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రొసీడింగ్ ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తూ నల్లగొండ భాస్కర్ టాకీస్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున బకరం శ్రీనివాస్ కాంచనపల్లి విమలమ్మ అద్దంకి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా నలగొండ నియోజకవర్గంలో దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని ఎస్సీ కార్పొరేషన్కు నిధులు కూడా రావడం జరిగిందని ముఖ్యమంత్రి వెంటనే గ్రౌండింగ్ పూర్తి చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ ఇడి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ పూర్తి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో లబ్ధిదారుల కుటుంబాల చేత ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపండి : బైకానీ నాగరాజు



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలని వెలిమినేడు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం చైర్మన్ బైకని నాగరాజు అన్నారు.నల్లగొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి సురేష్ బాబుకి ఈ సందర్భంగా వినతిపత్రంఅందజేశారు. అనంతరం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 295, 299, 300లో గల 32 ఎకరాల విస్తీర్ణంలో ఎంపి ఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ జనవరి 19న ప్రజాభిప్రాయ సేకరణను ప్రకటించడం జరిగింది. దీని ఉత్పత్తి ప్రస్తుతం ఉన్న 60000 టిపిఎ నుండి లక్ష 26 వేల టిపిఎ వరకు 412 కోట్లతో ప్రాజెక్టు పెట్టడం వల్ల వెలిమినేడు గ్రామం తో పాటు చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు దుమ్ముధూలి, వాయు కాలుష్యం జల కాలుష్యం జరుగుతుంది. కావున ప్రజలు జంతువులు గొర్రెలు బర్రెలు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరుగుతాయి కావున ఈ ప్రజా సేకరణను ఎట్టి పరిస్థితిలో జరగకుండా అడ్డుకుంటామని మరియు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని మా యొక్క ప్రాణాలను సైతం పక్కకు పెట్టి ఈ యొక్క ఎం పి ఎల్ కంపెనీ విస్తరణను జరగకుండా అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. భారత రాజ్యాంగం కల్పించినటు వంటి జీవించే హక్కులను కాలరాస్తూ అక్రమంగా ఊరికి 500 మీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎంపిఎల్ కంపెనీని ఇక్కడ నుండి దూర ప్రాంతాలకు తరలించాలని కోరుచున్నామని లేదంటే హైవేని దిగ్బంధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీశైలం దుర్గం లింగస్వామి, మద్యపురం శ్రీశైలం దేశాబోయిన వెంకటేష్ బైకానీ స్వామి, పెంభల మల్లేష్ దోటి అంజయ్య పాల్గొన్నారు.



# గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః నోరు అదుపులో పెట్టుకోకపోతే నియోజకవర్గం నుంచి ప్రజలు తరిమేస్తారని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం రోజు తిరుమలడిరిలో మాజీ ఎమ్మెల్యే గాదిరి కిషోర్ కుమార్‌కు తుంగతుర్తి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మధ్యంతర ఎలక్షన్లు వస్తాయని మళ్లి నేనే ఎమ్మెల్యే అని మాట్లాడడం కిషోర్ కుమార్ నియంతృత్వానికి నిదర్శనమని, ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామెల్‌కు ఎలాంటి హని జరిగినా కి షోర్ కుమారే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనచేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేదంటే తుంగతుర్తి ప్రజలు పొలిమేరలు కూడా తాకనివ్వకుండా బుద్ది చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ ఎర్ర రణిలా మాదారం ఎంపీటీసీ నోముల జనార్ధన్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్, అధికార ప్రతినిది బోడ విజయ్, యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పాకాల సతీష్, లోడంగి మహేష్, బొడ్డు నగేష్, వేముల గోపీనాద్, గణేష్, వేముల భరత్ తదితరులు పాల్గొన్నారు.